క్లుప్తంగా

40 మంది విద్యార్థులకు కళ్ల కలక

నేలకొండపల్లి: మండలంలోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 40 మందికి సోమవారం కళ్ల కలక సోకింది. ఒకరికి నుంచి ఒకరికి వ్యాపిస్తుండడంతో హెచ్ఎం హరి శ్రీనివాస్ వీరికి ప్రత్యేక గది కేటాయించారు. కాగా, హోమియో వైద్యాధికారి సంగమిత్ర విద్యార్థులకు మందులను పంపిణీ చేసి కళ్లకలక సోకిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

కేఎంసీ గ్రీవెన్స్‌కు 25 ఫిర్యాదులు


ఫిర్యాదులను పరిశీలిస్తున్న డీసీ మల్లీశ్వరి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌కు 25 ఫిర్యాదులు అందాయని డిప్యూటీ కమిషనర్ బి.మల్లీశ్వరి తెలిపారు. సోమవారం నగర ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాల అధికారులకు అందించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్ఓ జి.శ్రీనివాసరావు, డీసీపీ వికాస్ పాల్గొన్నారు.

జనసేన నగర ఉపాధ్యక్షురాలిగా హసీనా

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ప్రస్తుతం ఉన్న నగర కమిటీలో మరో ముగ్గురికి స్థానం కల్పించినట్లు జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ మిరియాల రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.నగర ఉపాధ్యక్షురాలిగా శీలం హసీనా, కార్యవర్గ సభ్యులుగా బంటు అఖిల్, ఎండీ ఫయాజ్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

పోస్టర్లు ఆవిష్కరణ

నేలకొండపల్లి: సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జై గౌడ్ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఈ నెల 13న హైదరాబాద్‌లో జరిగే జయంతి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు కాసాని నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ కన్వీనర్ కాసాని సతీష్ గౌడ్, నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, కాసాని లింగయ్య, యడవల్లి వీరస్వామి, సురేష్, బొమ్మగాని పుల్లయ్య, రాము, గోపి, హరికృష్ణ, కె.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లి, ముజ్జుగూడెం గ్రామాల్లో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యాన మామిడి మొక్కలను పంపిణీ, నాటించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచందర్‌ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో పచ్చటి వాతావరణం నెలకొల్పాలనే ఉద్దేశంతో మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పైనంపల్లి సర్పంచ్ విజయ, ఎంపీటీసీ ఉసిరికాయల లక్ష్మయ్య, నాచేపల్లి పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, భక్తరామదాసు సొసైటీ కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి లింగస్వామి, కే.వీ.చారీ, భాస్కర్ రావు, పొన్నగాని శ్రీనివాస్, వాసం లక్ష్మయ్య, శ్రీనివాస్, జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబి
వినోద	మెగ్ 2
సాయిరాం	సూర్య సన్నాఫ్ కృష్ణన్, మిస్టేక్
ఆదిత్య	బ్రో
శ్రీనివాస	ఎల్‌జీఎం,సూర్య సన్నాఫ్ కృష్ణన్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	106	బచ్చలికూర	2
వంకాయ	56		10
బెండకాయ	50	పాలకూర	3
పచ్చిమిర్చి	68		20
కాకర	46	చుక్కకూర	3
సొర	30		20
బీర	56	తోటకూర	2
దొండ	40		10
పొట్లకాయ	60	గోంగూర	2
చిక్కుడు	56		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	2
క్యాబేజీ	26		10
క్యాలీఫ్లవర్	50	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		20
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	76	-ఖమ్మం వ్యవసాయం	

సురక్షితంగా వాహనాలు నడపాలి

మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్


లెర్నింగ్ లైసెన్స్ పత్రం అందజేస్తున్న మంత్రి అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రతి ఒక్కరూవాహనాలను సురక్షితంగా నడుపుతూ గమ్యస్థానాలకు చేరాలని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సూచించారు. నగరంలోని వీడీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యాన చేపట్టిన లైసెన్స్ మేళాలో యువతకు ఆయన సోమవారం లెర్నింగ్ లైసెన్సు పత్రాలు అందజేసి మాట్లాడారు. నియోజకవర్గంలో దాదాపు 10 వేల మందికి లైసెన్స్ ఇప్పించాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, యువత ఆసక్తిగా ముందుకొస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని తొలుత సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు ప్రారంభించగా, ఖమ్మంలో తాను ప్రారంభించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 2,824 మందికి లైసెన్సులు జారీ చేయించామని, ఇంకా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీటీఓ కిషన్‌రావు, ఆర్‌టీఓ మెంబర్ వల్లభనేని రామారావు, సుడా చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, ఎంవీఐ వరప్రసాద్‌తో పాటు అఫ్జల్, ఆశ్రిఫ్, పసుమర్తి రాంమోహన్, పగడాల నాగరాజు, ఆకుల మూర్తి, మందడపు నర్సింహరావు, అన్నం శ్రీనివాసరావు, మదూరి సైదరావు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ కృతజ్ఞతలు..

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడంపై టీఎన్జీవోస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అఫ్జల్ హసన్, ఆర్.వీ.ఎస్.సాగర్ తదితరులు మంత్రి పువ్వాడను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు..

బీఎస్పీ ఖమ్మం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల కృష్ణ సోమవారం మంత్రి పువ్వాడ సమక్షాన బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన తో పాటు పాటు పేరం సుధాకర్, కారుమంచి ప్రసాద్, కారుమంచి చుకమ్మ తదితరులు కూడా బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్నారు. అనంతరం నియోజకవర్గంలో అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లేలా కుక్కల కృష్ణ ఆధ్వర్యాన సైకిల్‌పై చేపట్టనున్న ప్రచారజాతాను మంత్రి ప్రారంభించారు.

ప్రజా ఉద్యమ వేగుచుక్క గద్దర్

తుదిశ్వాస వరకు ప్రజా ఉద్యమాలలో పని చేయటమే కాక ప్రజా సమస్యల పరిష్కారానికి తన గళాన్ని, కలాన్ని సంధించిన ప్రజా ఉద్యమ వేగుచుక్క గద్దర్ అని పలువురు వక్తలు అన్నారు. సోమవారం పలు మండల కేంద్రాల్లో ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కవులు, రచయితలు నిర్వహించిన గద్దర్ సంస్మరణ సభలో వారు మాట్లాడారు. ఈసందర్భంగా గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు విప్లవ జోహార్లు అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్


మాట్లాడుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాం నారాయణ


ఖమ్మం సహకారనగర్: మాట్లాడుతున్న టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి


ఖమ్మంమయూరిసెంటర్: అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు


ఖమ్మం సహకారనగర్: కాంగ్రెస్ కార్యాలయంలో.. కాంగ్రెస్ శ్రేణుల నివాళి


ఖమ్మం మామిళ్లగూడెం: నివాళులర్పిస్తున్న యూనిట్ ఆఫ్ మాల నాయకులు



ఖమ్మంలీగల్: సమావేశంలో మాట్లాడుతున్న బార్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు

మత ఘర్షణలు సృష్టిస్తున్న బీజేపీ


మాట్లాడుతున్న బండి రమేష్

కూసుమంచి: దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ నాయకులు ఎన్నికల్లో లబ్ధిపొందాలని మత ఘర్షణలు సృష్టిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి రమేష్ అన్నారు. కూసుమంచిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు మణిపూర్‌లో సృష్టించిన అల్లర్లను దేశం అంతా వ్యాపింపజేయాలని బీజేపీ ప్రయత్నిస్తుందని, దేశ ప్రజలు అప్రమత్తంగా లేకుంటే అల్లకల్లోలం అయ్యే ప్రమాదం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకుడు బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం నాయక్, జబ్బార్, మండల కార్యదర్శి ఎడవెల్లి రమణారెడ్డి, నాయకులు మల్లెల సన్మంతరావు, తోటకూరి రాజు,గన్యానాయక్, శ్రీను, రాధాకృష్ణ, కర్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

వరద బాధితుడికి స్నేహితులు..


ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

ఖమ్మం సహకారనగర్: మున్నేటి వరదతో ఇల్లు, సామన్లు కోల్పోయిన నగరంలోని వెంకటేశ్వరనగర్‌కు చెందిన రామబ్రహ్మాచారికి తోటి స్నేహితులు సోమవారం రూ.50వేలు ఆర్థిక సాయం అందించారు. నగరంలోని ఎస్ఆర్ అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన 1992వ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు యడవల్లి రమేష్, పెద్ది జగన్నాథం, పడిగిల కృష్ణ, బత్తుల వెంకటేశ్వర్లు, పర్వం రామకృష్ణ, ఏ.మల్లయ్య, శ్రీను, బి.వెంకటేశ్వర్లు తదితరులు సాయమందించారు.

మెకానిక్ కుటుంబాలకు రూ.25వేలు


నగదు అందిస్తున్న యూనియన్‌బాధ్యులు

రఘునాథపాలెం: మున్నేరు వరదలతో ఇళ్లు మునిగి నష్టపోయిన టూ వీలర్స్ మెకానిక్ కుటుంబాలకు ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్స్ యూనియన్ ఆధ్వర్యాన సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. గత ఇరవై ఏళ్లుగా నగరంలో టూ వీలర్ మెకానిక్‌లుగా పనిచేస్తున్న వెంకటేష్, సైదులు, వీరన్న, వెంకట్‌నరసయ్య, నరేందర్ కుటుంబాలు మున్నేరు వరదలతో నష్టపోవడంతో యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండలరావు యూనియన్ తరఫున కుటుంబానికి రూ.ఐదువేల చొప్పున మొత్తం రూ.25 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మురళి, శీను, గంగరాజు, బ్రహ్మం, శేషు, లాలయ్య, ఉపేందర్, మీరా తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి..


ఆర్థిక సాయం అందిస్తున్న యూత్‌సభ్యులు

తిరుమలాయపాలెం: మండలంలోని జల్లెపల్లిలో ఈడబోయిన నాగేశ్వరరావు,శిరీష దంపతుల కుమారుడు ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబానికి వీరన్న యువ సైన్యం యూత్ ఆధ్వర్యాన సోమవారం రూ.14వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి..

రఘునాథపాలెం: మండలం బూడిదంపాడులో సోమవారం మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దాసుల వాణి భర్త అంత్యక్రియలకు గ్రామ కాంగ్రెస్ హెల్పింగ్ యూత్ ఆధ్వర్యాన గ్రామ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి నర్సింహారావు రూ.3వేలు ఆర్థిక సాయం అందించారు.

పంచాయతీ కార్మికుల రాస్తారోకో

నేలకొండపల్లి: తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ పంచాయతీ కార్మికులు సోమవారం మండల కేంద్రంలో రాస్తారాకో నిర్వహించారు. ఖమ్మం-కోదాడ రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఇఫ్టూ నాయకులు రామదాసు, పంచాయతీ వర్కర్ల యూనియన్ నాయకులు నాగరాజు, రహిముతుల్లా, బుచ్చిరాములు, బొడ్డు ఆంజనేయులు, కస్తాల గోపయ్య, వి.అనిత తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సీ సత్వరమే నియమించాలి


మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఖమ్మంరూరల్: పీఆర్‌సీ గడువు ముగిసినందున వెంటనే పీఆర్‌సీ కమిటీ సత్వరమే నియమించి జూలై 1 నుంచి (ఇంటీరియమ్ రిలీఫ్)ను ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పణితి, పండయ్యలు అన్నారు. సోమవారం మండలంలోని నాయుడుపేటలో గల జ్యోతి రెమిడియల్ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో ఉన్న ఉపాధ్యాయులనుద్దేశించి వారు మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు విడుదల చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు కల్పించడానికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీటి పరిష్కారానికి ఈ నెల 12న జిల్లా కేంద్రంలో ర్యాలీ, ధర్నా, సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరపార్క్ వద్ద నిర్వహించే పెన్షన్ విద్రోహ దినంలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు మహేష్, ఎన్. నవీన్ కుమార్, టీపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పండయ్య, వీరబాబు, ఎస్‌టీఎఫ్ఐ నాయకులు జి.యాదగిరి, రామకృష్ణంరాజు, రంగమ్మ, రేణుక, రాంబాబు, వెంకటేశ్వర్లు, భవాని,ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలి


వైద్యులతో మాట్లాడుతున్న నాయకులు

తిరుమలాయపాలెం: సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పీఓడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆస్పత్రిని సందర్శించి అందులో అందుతున్న సౌకర్యాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లలిత, ఝాన్సీ మాట్లాడుతూ.. వైద్యుల కొరత ఉండడంతో సంపూర్ణంగా వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి రాకేష్, మహిళా సంఘం డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజిని, నాయకులు శ్రీకాంత్, నాగేశ్వరరావు, సైదులు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ఖమ్మం సహకారనగర్/ఖమ్మంస్పోర్ట్స్: ఇటీవల వరంగల్‌లో జరిగిన 8వ నేషనల్ షోటోకాన్ కరాటే చాంపియన్ షిప్‌లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని సోమవారం త్రివేణి, న్యూఇరా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను అభినందించాయి. కటా విభాగంలో గౌతమ్ సిద్ధార్థ, మహీదర్ (ప్రథమ), బి.కీర్తన ద్వితీయ స్థానంలో నిలిచారని త్రివేణి పాఠశాల డైరెక్టర్ వీరేంద్రచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి పాఠశాలల డైరెక్టర్లు వై.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు మురళీకృష్ణ, ముస్తాఫా, అశోక్, సందీప్, స్వప్న తదితరులు పాల్గొన్నారు. అలాగే కటా విభాగంలో న్యూఇరా పాఠశాలకు చెందిన వై.చాతుర్య, ఆర్.లోహిత్ కృష్ణ, జి.రోహన్ తనుష్‌లు పతకాలు సాధించారని పాఠశాల చైర్మన్ ఐవీ.రమణారావు, డైరెక్టర్ భూమేశ్వరరావులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌డి ఖాజా, ఎండీ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కటా విభాగంలో మహబూబ్ కరాటే స్కూల్ విద్యార్థులు సయ్యద్ అమీర్ పాషా, టిభవ్యశ్రీ, కె.శ్రీమన్నారాయణ, ఎస్.కె.షాహశ్రీద్, కె.సాయిచరణ్, గ్రాండ్‌చాంపియన్‌గా ఆదిల్ పాషా దక్కించుకోగా.. కుమిటే పోటీల్లో జి.రోహన్, టి.భవ్యశ్రీ, పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కరాటే చీఫ్ మాస్టర్ హస్సన్ ఇస్మాయిల్, సౌత్ ఇండియా చీఫ్ లక్ష్మణ్‌రావు, తెలంగాణ చీఫ్ చంద్రశేఖర్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ పి.నవీన్, వి.సందీప్, మహబూబ్‌కరాటే స్కూల్ మాస్టర్ సయ్యద్ మహబూబ్‌లు అభినందించారు.

అమ్మ పాలే అమృతం..

అమ్మ పాలే అమృతం అని, బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణులు, బాలింతలు, తల్లులకు వివరించారు. పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంగాంధీచౌక్: బెస్తకాలనీలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ..


ఖమ్మం వైద్యవిభాగం: మాట్లాడుతున్న ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ బి. వెంకటేశ్వర్లు

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయండి


నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

తిరుమలాయపాలెం: పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రగంటి శశిధర్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని తిరుమలాయపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ సందర్భంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా శశిధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు చంద్రశేఖర్, సుదర్శన్, ఉప్పలయ్య, రవికిషోర్, వీరబాబు, వీరభద్రం, హవీలా, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెట్టెలపాడులో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

తిరుమలాయపాలెం: మండలంలోని తెట్టెలపాడు గ్రామంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ సీహెచ్.శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. పవర్‌లూమ్స్ వచ్చిన తర్వాత చేనేత కార్మికుల మనుగడ ఇబ్బందిగా మారినందున ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ చేనేత కార్మికులు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ రాజేశ్వరి, పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు మిట్టకోట వెంకటేశ్వర్లు, నాయకులు వీరభద్రం, లక్ష్మీనారాయణ, కోటయ్య, సైదులు పంచాయతీ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

ఖమ్మంరూరల్: మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌టీపీ నాయకుడు బత్తుల ప్రసాద్, ఆదెపు పూలమ్మ అనారోగ్యంతో బాధపడుతుండడంతో వైఎస్సార్‌టీపీ నాయకుడు నంద్యాల రవీందర్‌రెడ్డి సోమవారం వారిని పరామర్శించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ బత్తుల నాగరత్తమ్మ, పార్టీ నాయకులు బత్తిని యాలాద్రి, ఆదెపు ఆంజనేయులు, చంద్రగిరి సత్యం, పోకబత్తిని వెంకన్న, చల్లా వీరయ్య, కొర్లకుంట దామయ్య తదితరులు ఉన్నారు.

దాడులు చేయించడం సిగ్గుచేటు

ఖమ్మంమయూరిసెంటర్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై పోలీసులతో ప్రభుత్వం దాడులు చేయించడం సిగ్గుచేటని సంఘ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై హైదరాబాద్‌లో పోలీసులు చేసిన దాడులను నిరసిస్తూ సోమవారం ఖమ్మంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు, ఉపకారవేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు వీరేందర్, సరళ, సంగీత, మహేశ్వరి, భవాని, నందిని, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

బీపీ మండల్ డేను అధికారికంగా నిర్వహించాలి

ఖమ్మంఅర్బన్: బీసీల కోసం పాటుబడిన బీపీ మండల్ జయంతి, వర్ధంతిని బీపీ మండల్ డేగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా నాయకుడు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యుడు చిత్తారు సింహాద్రి కోరారు. సోమవారం రోటరీనగర్‌లోని సంఘ కార్యాలయంలో బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీల అభ్యున్నతికి పాటుపడిన బీపీ మండల్‌ను భారతరత్నతో సత్కరించాలని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం ఇవ్వడంతోపాటు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకటనరసయ్య, బొల్లి కొమరయ్య, కనక బండి విజయలక్ష్మి, పాదిల సతీష్, బండారు ప్రభాకర్, సత్తి వెంకన్న, రాజమంటి వంశీ, కన్నబోయిన రవి, వాకదాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీకి ప్రజల నుంచి ఆదరణ

నేలకొండపల్లి: అధికార పార్టీ తీరుతో విసిగిపోయిన ప్రజలు బీఎస్పీని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు ఇన్‌చార్జ్ డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యామ్నాయంగా బీఎస్పీని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీసీ బిడ్డగా పోటీకి దిగనున్న తనను ఆదరిస్తే, అభివృద్ధిలో ముందు నిలుపుతానని తెలిపారు. కాగా, జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పీ.సీ.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

చప్టాపై పోయేదెట్టా...?!



చెరువుమాధారం-మంగాపురంతండా గ్రామాల మధ్య చప్టాపై ఇటీవల కురిసిన వర్షాలకు చెరువుమాధారం చెరువు అలుగు పోసింది. దీంతో చప్టా మొత్తం కొట్టుకుపోయి గండ్లు, గుంతలు, పెద్ద పెద్ద రాళ్లు బయటపడ్డాయి. ఈనేపథ్యంలో నిత్యం వ్యవసాయ పనులకు వెళ్లే రాయగూడెం, వల్లభి తదితర గ్రామాల రైతులు, ఇతర ప్రయాణికులు ఈ చప్టాపై పోవాలంటే ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత చప్టాతో పాటు వంతెనను నిర్మించాలని కోరుతున్నారు.

- నేలకొండపల్లి